# బతుకమ్మ

22 సెప్టెంబర్ 2024

## లోపలి కమ్మల్లో..


కవర్ స్టోరీ



మనసు పొరల్లో.. యాదోఁ కీ బారాత్

సాధారణంగా నోస్టాల్జియా అంటే సానుకూలమైన జ్ఞాపకాలే అన్న అభిప్రాయం ఉంటుంది. మన ఉనికిలో భాగమయ్యే ఆ జ్ఞాపకాలు మన వ్యక్తిత్వం మీదా, ఆరోగ్యం మీదా అనూహ్యమైన ప్రభావాన్ని చూపిస్తాయని అంటున్నారు. మరి ఆ జ్ఞాపకాలే లేని పరిస్థితులు వచ్చేస్తే ఎలా?

8

7 ▸ నయా మాల్



14 ▸ ఆరోగ్యాన్ని తెంచుకు తిందాం!



16 ▸ కథ..

24 ▸ జాయ సేనాపతి..

31 కార్వాన్ కబుర్లు




ఆత్మీయ వాక్యం

## యాత్ర పరమార్థం




**మన ఊళ్లో** మనుషులందరూ సీతమ్మలో, రామారావులో, జాన్‌లో, షరీఫులో అయి ఉంటారు. మిత్రులో, బంధువులో, అమ్మలో, అన్నలో అయి ఉంటారు తప్ప ఉట్టినే మనుషుల్లా ఉండరు. కొత్త ఊళ్లో అలా కాదు. ఎవరో మనని ఆదరిస్తారు. స్నేహ పూర్వకమైన చిరునవ్వు నవ్వుతారు. వాళ్ళకి పేరుండదు. మనిషితనం మనని స్పృశిస్తుంది.

ఆ అపరిచిత ప్రదేశంలోని మనుషులు ఎవరి పనులపైన వాళ్ళుగా, ప్రేమగా, చికాకుగా, ఆందోళనగా రకరకాలుగా మసలుతూ ఉంటారు. ఇది గమనించినప్పుడు ఉన్నట్టుండి మనిషంటే ఏమిటో తెలిసినట్టవుతుంది.

ఒక్కోసారి మన ఆహారానికి అక్కడెక్కడో దొరికే ఆహారానికి సంబంధం ఉండదు. ఆహారం అంటే ఏమిటని అప్పటి వరకూ అనుకుంటూ వచ్చామో ఆ భావనలో మార్పువస్తుంది. తిన్నచోట పడుకోక పడుకున్నచోట కూర్చోక తిరుగుతూ, వేళతప్పి, నోరుకాక పేగు అన్నం కోసం అరిచే సందర్భంలో మనకు మెతుకంటే ఏమిటో తెలుస్తుంది. ఇంటి దగ్గర ఇంతకుముందు తిన్న అన్నంలో, తినబోయే అన్నంలో అప్పుడొక కొత్త రుచి మొలుస్తుంది.

యాత్రలో కొత్త ఊళ్ళు, కొత్త ఇళ్ళు, కొత్త గుళ్ళు తటస్థపడతాయి. ఎండినవీ, నిండినవీ నదులు కనిపిస్తాయి. కొండలూ వాటికి అల్లుకున్న అడవులూ కనిపిస్తాయి. రకరకాల వేషాలతో భాషలతో పద్ధతులతో మనుషులు కనిపిస్తారు. ఉన్నట్టుండి మనకు దేశమంటే ఏమిటో తెలుస్తుంది. అప్పటివరకూ దేశం అన్నది ఒక మాట. ఒక భావన. యాత్ర ఆ మాటను అనుభవంగా, యథార్థంగా మారుస్తుంది.

ఉన్న ఊళ్ళో ఎక్కువభాగం కాలమే కదులుతుంది. జీవితం కదలదు. యాత్రలో జీవితం కూడా కదులుతున్నట్టు అనిపిస్తుంది. కొత్త అనుభవాలు, ఎరుకలు, స్పందనలు ఎన్నో చుట్టుముట్టి బావిలోంచి నదిలోకి వచ్చిన కప్పకి లాగా మనకు ప్రపంచం విశాలమవుతుంది.

మన చుట్టూ ఉన్న మనుషుల్ని, మన సంస్కృతి సంప్రదాయాలను మనం అర్థం చేసుకునే తీరు మారిపోతుంది. మనిషి ఇలాగే బతకనక్కరలేదని, ఇవన్నీ అవసరాల కొద్దీ ఏర్పడి, అలవాట్లుగాను, ఆ అలవాట్లు సంప్రదాయాలుగాను మారాయని తడుతుంది. ఆ ఎరుకలోంచి కొత్తస్వేచ్ఛ మొలుస్తుంది.

**- రెంటాల శ్రీ వెంకటేశ్వర రావు**
**'ఒకసారి ఆలోచిద్దామా?' పుస్తకం నుంచి..**


ఈ సంచికపై మీ అభిప్రాయాలను మాకు తెలియజేయండి.

పోస్టు ద్వారా
**బతుకమ్మ, నమస్తే తెలంగాణ, 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.**

ఈ-మెయిల్ : sunmag@ntnews.com